సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 24 మార్చి 2024 : పేజీలు 10

## సికింద్రాబాద్ బీఆర్ఎస్
# ఎంపీ అభ్యర్థిగా పద్మారావు గౌడ్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; శ్రీ తీగుళ్ల పద్మారావు గౌడ్ (సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్)ని సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. అతను 1954 ఏప్రిల్ 7న దివంగత ఈశ్వర్ అయ్యా, రాములమ్మకు జన్మించాడు. అతను స్వరూపను వివాహం చేసుకున్నాడు మరియు తిగుళ్ల కిషోర్ కుమార్ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, మనీషా, మౌనికలకు జన్మనిచ్చాడు. తిగుళ్ల పద్మారావు గౌడ్ 1973లో దివంగత ఇందిరాగాంధీ సమక్షంలో యువజన కాంగ్రెస్లో చేరి, ఆ తర్వాత యూత్ కాంగ్రెస్ నగర, రాష్ట్ర పదవులు నిర్వహించి, 1977 నుంచి జంటనగరాల రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేశారు. 1986లో కార్పొరేటర్గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2001లో తెరాస అధ్యక్షుడు కేసీఆర్ పిలువు మేరకు తెరాసలో చేరి ప్రత్యేక తెల ంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అతను తెరాస గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నాడు. మిగతా 2లో

## ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన
# అధికారులపై చట్టపరమైన చర్యలు



### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారాం పెద్ద చెరువును ఇరిగేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగారాం చెరువులో 3 ఎకరాల వరకు అక్రమార్కులు మిగతా 2లో

## ప్రజల సమస్యలు
# పట్టించుకోని కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :ఐఎస్ సదన్ డివిజన్ లోని కృాఎష్ణ నగర్ కాలనీ లో గత పది రోజుల నుండి డ్రైనేజ్ పొంగుతున్న పట్టించుకునే నాథుడే లేడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.పలుమార్లు స్థానిక కార్పొరేటర్ కి ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ మాత్రం ప్రయోజనం లేకపోయిందని.డ్రైనేజ్ పొంగిపోవడంతో రోడ్లపై వెళ్తున్నా వాహనదారులకు అటు నివాసం ఉంటున్న వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని స్థానిక కార్పొంటర్ కి పలుమారు డ్రైనేజ్ సమస్యలకై వీధి విద్యుత్ స్తంభాలకై లైట్స్ కి మంచినీటి సమస్యలకై మరిన్ని సమస్యలకై ఫిర్యాదు చేసిన ఫోన్ చేసిన ప్రయోజనం లేకుండా పోతుందని స్థానిక వాసులు ఆరోపించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే

- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి
- పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అవినీతిమయంగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం.. బండి రమేష్
- సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఇక బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కు చెందిన బొచ్చా రాజా, స్వరూప గౌడ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఈ సంద ర్భ ంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజ లు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పథకాలను అమలు చేస్తుంటే భారత రాష్ట్ర సమితి, భారతీ య జనతా పార్టీలు తట్టుకోలేకపోతున్నాయన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీకి 14 సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో

## ఎప్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన

# అధికారులపై చట్టపరమైన చర్యలు

**మొదటి పేజీ తరువాయి** :మట్టితో పూడ్చివేసి యథేచ్ఛగా కబ్జాకు పాల్పడుతున్నారని, చెరువును రక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉదాసీనత వ్యవరిస్తున్నారని, ఇప్పటికే చెరువు ఎప్టీఎల్ బఫర్ జోన్ లలో 65 వరకు అక్రమ నిర్మాణాలు గుర్తించడం జరిగిందన్నారు. మరో 10 అక్రమ భవనాల నిర్మణానికి దొడ్డి దారిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారని, ప్రస్తుతం ఒక భవనం నిర్మాణం దశలో ఉందని,ఇన్ని అక్రమ కట్టడాలు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్టీఎల్, బఫర్ జోన్ లలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామని, ఉన్నత అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, కఠిన చర్యలు తీసుకుం టామని, చెరువును రక్షించాల్సిన వారే బక్షిస్తే ఎలా అని ఎమ్మెల్యే గాంధీ ప్రశ్నించారు. ఎప్టీఎల్, బఫర్ జోన్ మార్కింగ్ సరి హద్దులు నిర్ణయించి చెరువును రక్షించాలని అధికారులకు సూచించారు. గంగారాం చెరువును త్వరలోనే సుందరీకరణ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ బల్లా, వరలక్ష్మి, అవినాష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఇక్కడున్నటువంటి కొందరు బిఆర్ఎస్ నాయకులు అధికారులకు తొత్తులుగా మారి సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేవా, ఒకవేళ అర్హులైన వారికి అందకపోతే, వాటిని అందజేయాలని కె.యం.ప్రతాప్ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కెపి విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయినందున, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలను తెలియజేశారు. ముఖ్యంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ లో మహిళలందరూ కూడా, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకోవాలన్నారు. మరి ముఖ్యంగా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డిని ప్రకటించినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృాఎతజ్ఞతలను తెలియజేస్తున్నా నన్నారు. అదేవిధటంగా సునీత మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలను తెలియజేశారు. మనమందరము కష్టపడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకో వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రజలకు అందిస్తామన్నారు, బూత్ వైజ్ గా వెళ్లి మీరు పని చేయాలన్నారు. అన్ని కులాలను మతాలను కలువుకోవాలన్నారు. అర్హులైన వారికి ఉచిత కరెంటు బిల్లు రాని వారి కోసం ఏఈ తో మాట్లాడి జీరో బిల్ చేయిస్తామన్నారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు నియోజకవర్గం మల్కాజ్గిరి అని అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డిని ప్రకటించి, మహిళలకు సముచిత స్థానం కల్పించింది మన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ★కాంగ్రెస్ పార్టీ హయాంలో పేద మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతి సాధ్యం : కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కేపీ విశాల్ గౌడ్★ఆసియాలోనే అత్యధిక ఓటర్ల కలిగిన మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి సునీత మహేందర్ రెడ్డికి టికెట్ కేటాయించి మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానాన్ని దక్కించుకుందని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కేపీ విశాల్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. శనివారం తన నివాసంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చెందిన మహిళ కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పేదలకు దగ్గర అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజల్లో తీసుకొచ్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో సఫలీకృాఎతులయ్యారని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పరిపాలన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలతో ఎంతోమంది పేద మధ్య తరగతి కుటుంబాలకు చేయూతనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక అభివృాఎద్ధి పనులకు శంకుస్థాపనలు, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ద్వారా గ్రూప్–1, గ్రూప్–2 లకు గ్రీన్ సిగ్నల్ తో పాటు టీచర్ల పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించి ఉద్యోగ అవకాశాలకు బాటలు వేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రజలు నమ్మే పరిస్థితులు లేదని, ఈడీ కేసుల తోనే తిరగాల్సిన గత్యంతరం ఏర్పడిందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ తమకు పోటీ కాదని, కేవలం రెండు పార్టీలకే పోటీ ఉంటుందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసే సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 19వ డివిజన్ పరిధిలో బాచుపల్లి సిగ్నల్ రోడ్ వద్ద అడ్వకేట్ కమ్మెట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని శనివారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, స్థానిక కార్పొరేటర్ కాసాని సుధాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీఉమియా మాతా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఆహ్వాన పత్రం అందజేత



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః మేడ్చల్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఉమియా మాతా దేవాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనాలంటూ మాజీ మంత్రులు ఈటెల రాజేందర్, మల్లారెడ్డి,మాజీ ఏమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డిలను నిర్వాహకులు శ్రీకచ్చి కడ్వా పాటిదార్ సమాజ్ అధ్యక్షులు కాంతిలాల్ గోరాణి,హంసరాజ్ పటేల్, జస్‌మత్ పటేల్, రిధేష్ జాగిర్దార్‌లు ప్రత్యేకంగాకల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

## సికింద్రాబాద్ బీఆర్ఎస్

# ఎంపీ అభ్యర్థిగా పద్మారావు గౌడ్

**మొదటి పేజీ తరువాయి** :2002 నుంచి 2004 వరకు కార్పొరేటర్గా ఎన్నికయ్యారు 2004లో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. ప్రత్యేక తెలంగాణా నిరసనలు మరియు ఆందోళనల సమ యంలో అతను చాలా కీలక పాత్ర పోషించాడు మరియు 70 సార్లు అరెస్ట య్యాడు. 2014 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల లో అతను సికిం ద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తిరిగి ఎన్నికయ్యారు. అతను జూన్ 2, 2014న క్యాబినెట్లోకి ప్రవేశించాడు మరియు తెలంగాణ ఎక్సైజ్ మరియు ప్రొహి బిషన్, క్రీడలు మరియు యువజన సేవల మంత్రిగా నియ మించబడ్డాడు. డిసెంబర్ 2018లో, అతను తెలంగాణ డిప్యూటీ స్పీకర్ అయ్యాడు 2018 సికింద్రాబాద్ అసెంబ్లీ నుంచి 45 వేలకు పైగా భారీ మెజారిటీతో మూడోసారి ఏఎన్ఎల్ఏగా ఎన్నికయ్యారు. 2023 ఎన్నికల్లో భారీ మెజారిటీతో మళ్లీ నాలుగోసారి సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే



కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు తో పాటు ఎంతోమంది పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి నాయకులు కబ్జాలకు పాల్పడుతూ దొంగే దొంగ... దొంగ... అన్నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని పది సంవత్సరాలుగా అవినీతిమయంగా గత ప్రభుత్వం మార్చారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయడం ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా బిఆర్ఎస్ బిజెపిలకు చెందిన ఎంతో మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, బి బ్లాకు అధ్యక్షులు వేణు, సీనియర్ నాయకులు బాలాజీ నగర్ డివిజన్ ప్రతాప్ రెడ్డి ,సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, యాదగిరి, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, డివిజన్ ప్రెసిడెంట్ కృాఎష్ణ , బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ర్ష్మే గారు పొన్నం రజిత గారు, పనింద్ర , రాజేష్ గౌడ్ , సతీష్ యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు, వాణి, సుజాత , తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులు అర్పించిన బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః స్వర్గీయ భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం షాహీద్ భగత్‌సింగ్ విగ్రహానికి, సుఖ్‌దేవ్‌జీ, రాజ్ గురూజీల విగ్రహాలకు తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు వీర మరణంను పొందిన ముగ్గురు విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా,వినయ్ తివారీ, ఏర్రం శ్రీనివాస్, శ్రీనివాస్ గుప్తా, రాజేందర్ గుప్తా, రాజశేఖర్, అరుణ్ సింగ్,మోనా సింగ్,ఆశిష్,రాజరాం తదితరులు పాల్గొని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# అమరులకు ఘన నివాళి

## దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమికొట్టడానికి, భారత్ మాత విముక్తి సంకెళ్లను తెంచాడానికి అతి చిన్న వయసులో ఉరి కంబాలకు వేలాడి అమరులైన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ లా వర్ధంతి సందర్భంగా శనివారం షహీద్ దివాస్ ను నిర్వహించారు. బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి రోహిత్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో అంబర్ పేట మహంకాళి దేవాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ప్రాణ త్యాగం చేసిన భరతమాత ముద్దు బిడ్డలు షహీద్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురువుల త్యాగాలని గుర్తు చేసుకుంటూ నేటి యువతరం భారత దేశ అభివృాఎద్ధిలో, సమగ్రతలో పాల్గొని వారి సిద్ధాంతాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దత్తు ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కోడూరు సురేష్, ఏడెల్లి భాస్కర్, అసెంబ్లీ కోకన్వీనర్ అచ్చిని మహేష్, పేదూరి కృష్ణ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, రంగంపల్లి రాజు, ఇమిడి రఘునందన్, ఎల్ శ్రీనివాస్, చిట్టిబాబు, రామ్ రెడ్డి, శివకుమార్ ,మల్లారెడ్డి, హరి నాయక్ , అంబటి శ్రీనివాస్, , ధనంజయ, , మహిళా మోర్చా అధ్యక్షురాలు సునంద, ప్రధాన కార్యదర్శులు కవిత ,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నమనేనికి లోక్‌దళ్ నివాళి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః దివంగత సీనియర్ పాత్రికేయులు చెన్నమనేని రాజేశ్వర్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ లోక్‌దళ్ పార్టీ నివాళులు అర్పించింది. శనివారం హిమాయత్ నగర్‌లోని భారత జాతీయ లోక్‌దళ్ (ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకటరాజేశ్వర్ రావు చెన్నమనేని చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నమనేని నీతి, నిజాయితీకి మారుపేరని వివిధ పత్రికల్లో ఆయన రచన, విశ్లేషనలతో కథనాలలు ఎంతో ప్రాచుర్యం పొందాయని తెలిపారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట.. చిరుమర్తి రాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అన్ని వర్గాల అభివృాఎద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిరుమర్తి రాజు పేర్కొన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర తెల ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగారి ప్రీతం పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

## చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కలిసిన సిందం శ్రీకాంత్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృాఎద్ధి , సంక్షేమం సాధ్యమవుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. న్యాయవాది సిందం శ్రీకాంత్ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు న్యాయవాది సిందం శ్రీకాంత్ ఇతర నాయకులు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి తమ మద్దతు తెలియజేశారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుల పనిచేసే అత్యధిక మెజార్టీతో రంజిత్ రెడ్డి ని గెలిపించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి



నర్సింగరావు ,మహమ్మద్ షకీల్ , యంజాల రాము, పుట్టి విష్ణు, మహమ్మద్ హుస్సేన్, సాదా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దేశమాత దాస్య శృాంఖలాలను తెంచేందుకు తన ప్రాణాలనే పణంగా పెట్టిన గొప్ప దేశభక్తుడు షాహిద్ భగత్ సింగ్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి బస్టాండ్ లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ ఇన్చార్జ్ సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బండి రమేష్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణం త్యాగం చేసి నాటి దేశభక్తులందరికీ ఆదర్శంగా నిలిచాడు అన్నారు. నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకుని వ్యక్తిగత అభివృాఎద్ధిని సాధిస్తూ దేశ అభివృాఎద్ధిలోనూ పాలుపంచుకోవాలన్నారు. భగత్ సింగ్ బలిదానం దేశ భవిష్యత్ తరాలకు స్వేచ్ఛను అందించేందుకు ఉపయోగపడిందన్నారు. ఇలాంటి స్వేచ్ఛను యువత దుర్వినియోగం చేయరాదన్నారు. భగత్ సింగ్ తో పాటు అదే రోజు ఉరికంభమెక్కిన రాజ్ గురు , సుఖదేవ్ లు కూడా చిరస్మరణీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, సిపిఐ నాయకులు గూడెపు కొండల్ రావు, సిపిఐ నాయకులు వెంకట్ రెడ్డి, మేకల సుదర్శన్, వీరస్వామి, మేకల రమేష్, గోవింద్ గౌడ్, కృాఎష్ణవేణి, జ్యోతి, మేఘ, పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగిరేద్దాం

## బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం చందా నగర్ లోని క్రిస్టల్ గార్డెన్ లో బూత్ అధ్యక్షులు మరియు ఆపై స్థాయి నాయకులు,కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరు అయినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు 30 సంవత్సరాలుగా అధికారం ఉన్నా లేకున్నా పోరాటం చేస్తున్నారు. వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కే సమయం ఆసన్నం అయింది. 45 రోజులు కార్యకర్తలు కష్టపడి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగిరెద్దాం. ఏ రాష్ట్రంలో అయితే బూత్ నిర్మాణం పటిష్టంగా జరిగితే బిజెపి గెలుపు తథ్యం. కాబట్టి నాయకులంతా బూత్ కమిటీ నిర్మాణం పైన దృాఎష్టి పెట్టాలి. కాంగ్రెస్ పార్టీ చనిపోయిన ఇందిరా గాంధీ పేరు మీద ఓట్లు అడుగుతుంది కానీ బతికి ఉన్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేక పక్క పార్టీల నుండి అక్రమంగా అవినీతి చేసి పైసలు సంపాదించిన వారిని నిలబెడుతుంది. ఎన్నికల్లో సోషల్ మీడియా పాత్ర కీలకం. ప్రతి కార్యకర్త ఆక్టివ్ గా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి రవికుమార్ యాదవ్, అసెంబ్లీ ప్రభారీ గిరిమోని శ్రీనివాస్,కన్వీనర్ రాఘవేందర్ రావు, కో కన్వీనర్ మనిభూషన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్



నరేష్, నరేందర్ రెడ్డి, సురభి రవీందర్ రావు, మోర్చ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, మోర్చ జిల్లా అధ్యక్షులు హనుమంత్ నాయక్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, అల్లూరి రామరాజు, మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, అన్ని డివిజన్ల అధ్యక్షులు రామ్ రెడ్డి, కృాఎష్ణ, మాణిక్ రావు, శ్రీధర్, మదన చారీ, రాజు శెట్టి, ఆంజనేయులు,నవీన్, భూపాల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, నర్సింగ్, సీనియర్ నాయకులు అనంత రెడ్డి, రాధాకృాఎష్ణ యాదవ్, ఎల్లేష్, శ్రీనివాస్ వెలగ మరియు , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మల్లు రవికి అభినందనలు తెలిపిన దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన మల్లు రవిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవలు అదించిన మల్లు రవిని నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంపై డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్రకారం మల్లు రవి పార్టీ నియమావళికి అనుగుణంగా పనిచేస్తూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండే నేపథ్యంగా కొనసాగుతున్న సీనియర్ నాయకుడు మల్లు రవి గెలువు తధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలతో అభివృాఎద్ధిలో దూసుకెళ్తుంటే ప్రతిపక్ష బీఆర్ఎస్, బిజెపిలు తట్టుకోలేకపోతున్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 16 సీట్లు గెలుపొందడం ఖాయమని డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తం

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని.. అలాంటి సీటును మరోసారి గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డులో శుక్రవారం రాత్ర పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృాఎద్ధి వేగంగా జరగాలంటే అభివృా ఎద్ధి కుంటు పడకుండా ఉండాలంటే మల్కాజ్గిరి ఎంపీ సీటు గెలవడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను మూడు నెలల్లోనే అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. 38 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజి గిరి పార్లమెంటు సీటు గెలవాలంటే కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు కావాలంటే ఖచ్చితంగా రాష్ట్రం నుంచి ముందుగా గెలవాల్సిన సీటు మల్కాజ్ గిరి అన్నారు. అలాగే పార్టీలో పనిచేసే కార్యకర్తలు అందరిని గుర్తించి పార్టీ పరంగా ప్రభుత్వపరంగా తగిన గుర్తింపునివ్వాలని రాష్ట్ర నాయకత్వానికి బండిరమేష్ సూచించారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చు రాజు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ తీర్థం వుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, పిసిసి మాజీ నేత కరుణాకర్ నాయుడు, యాదగిరి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సంజీవరావు, సునీల్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, స్వరూప గౌడ్, ర్శ్మి, జ్యోతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం మద్దతుతో హిందుత్వాన్ని ఓడిస్తాం

## దళిత క్రిస్టియన్ దండోరా నేతలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దళిత, ముస్లిం, క్రిస్టియన్లు ఏకమైతే రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయవచ్చని దళిత క్రిస్టియన్ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్, డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. శనివారం బషీర్బాగ్ ,ప్రెస్ క్లబ్లో రాష్ట్ర కన్వీనర్ కాశి సతీష్ కుమార్ మాదిగ, కోఆర్డినేటర్ గట్టు అశోక్ మాదిగ ,మండల కన్వీనర్ రాజేందర్ లతో కలిసి వారు మాట్లాడారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో హైదరాబాదు ఎంఐఎం లోక్సభ స్థానానికి దళిత క్రిస్టియన్ దండోరా పూర్తి మద్దతు తెలుపుతుందని వెల్లడించారు. అలాగే ఎంఐఎం తమ నాయకులు పోటీ చేసే 16 లోక్సభ స్థానాలలో పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. తాము కలిస్తే నలభై శాతం ఓటు బ్యాంకుతో రాష్ట్ర రాజకీయాలను శాసిస్తామన్నారు. ముస్లింలు ఐక్యతతో హైదరాబాదు స్థానాన్ని పదిలంగా కాపాడుకుంటున్నారని చెప్పారు. దళిత క్రైస్తవులలో ఐక్యమత్యము లోపించడానికి కారణం వర్గీకరణ సమస్య అని అన్నారు. వర్గీకరణ సమస్యను పరిష్కరించడంలో మందకృాఎష్ణ పూర్తిగా వైఫల్యం చెందాడని, తాను ఇప్పటికే అన్ని పార్టీలకు అమ్ముడుపోయాడని తెలిపారు. ప్రస్తుతం మనువాద పార్టీకి అమ్ముడుపోయిన మందకృాఎష్ణ ,మాదిగ జాతికి ద్రోహం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లను టార్గెట్ చేస్తూ, బిజెపికి బహిరంగంగా ప్రచారం నిర్వహిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో ఎన్నో చట్టాలు చేస్తున్న బిజెపి వర్గీకరణ చట్టం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో రెడ్లు , బీఆర్ఎస్ లో వెలమ, బిజెపిలో బ్రాహ్మణుల ఆధిపత్యంతో దళితులు అనగదొక్కబడుతున్నారని గుర్తు చేశారు. దళిత క్రైస్తవుల రిజర్వేషన్లను రద్దు



చేస్తామన్న బిజెపికి మందకృాఎష్ణ ఎలా మద్దతు ప్రకటిస్తాడని ఎద్దేవా చేశారు. లోక్సభ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల్లో మొదటి విడుతగా 9 మందిని ప్రకటించారు. వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, పెద్దపల్లి కాశీ సతీష్ కుమార్ మాదిగ, మల్కాజిగిరి రఘు ముద్రి పీటర్ ,సికింద్రాబాద్ కొండమంచలి సునీత, మహబూబ్నగర్ మామిడి సామెల్ ,నాగర్ కర్నూల్ వుట్టపాక ఎల్లయ్య, జహీరాబాద్ కోనదొడ్డి ఇర్మియ ,చేవెళ్ల బుల్లి గిద్ద అంజన కుమార్ ,నిజామాబాద్ చంగాల జోసెఫ్ లను ప్రకటించారు. ఇందులో ముగ్గురు మాలలు, ఒక్కరు బిసి, 5 మంది మాదిగలుగా తెలిపారు. మరికొద్ది రోజుల్లో రెండవ విడత అభ్యర్థులను ప్రకటిస్తామని అన్నారు. తమ అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కి చెందిన సింహం గుర్తుపై పోటీ చేస్తారని చెప్పారు. ఈనెల 27న సూరారం, మేడ్చల్ జిల్లా ,అంబేద్కర్ భవన్లో దళిత క్రైస్తవ గర్జన సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం తమ పార్టీ నుంచి అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు.

# ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంచుకోవచ్చు




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃజలమండలి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంకుడు గుంతల పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ, డివిజన్ 10 జనరల్ మేనేజర్ బలరామరాజు, డివిజన్ 20 జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, డిజీఎంలు సరిత, శ్రీను, రావుల హరీష్, మేనేజర్స్ ప్రమోద్‌కుమార్, రవీందర్‌రెడ్డి, ఎస్ఓ ప్రసాద్, రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిదులు విజయ ప్రతాప్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి. సురేందర్, కో ఆర్టినేటర్స్ టి. శివకృష్ణ, ఎన్. జయసూర్య, ఆనంద్‌రావు, సద్దాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయంలో గల ఇంకుడు గుంతలను పునరుద్దరించి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇసుకను నింపారు. ఈ సందర్భంగా బలరామరాజు మాట్లాడుతూ జలమండలి ఆధ్వర్యంలో నీటిని నగర వాసులకు సరిపడా సరఫరా చేస్తున్నప్పటికి కార్ణటక,తమిళనాడు ఇతర ప్రాంతాలలో సంభవిస్తున్న నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. సహజ వనరు అయిన నీటిని పొదుపు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణ మాట్లాడుతూ అడుగంటి పోతున్న నీటిని సంరక్షించుకోవడానికి ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి ఇంకుడు గుంతలలో ఇంకించినట్లయితే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ ఇందిరానగర్ మస్జీద్ ఈ హాజ దిలావర్ష బేగం మస్జీద్ లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదుకు వెళ్ళిన కార్పొరేటర్ రాగం ముస్లిం పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ...30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చెయ్యడం ఆచారమని పేర్కొన్నారు. రాబోయే రంజాన్ వినని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సయ్యద్ అజ్జు, మొహమ్మద్ ఆఫ్జల్, మోహముద్, సత్తర్, గోపాల్ యాదవ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, సలీం, రహీం, హసీమ్, షఫీ, ఇబ్బు, షఫీ, ఏక్బల్, అజీమ్, ఫరీద్, ఖాసీం, నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయములో

## ఘనంగా మహా సుదర్శన హెూమం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ నందు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా నాలుగవ రోజు ఉదయం మహా సుదర్శన హోమం కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి పాల్గొన్నారు.శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి మరియు రాజ్దేశ్ పాండ్ ల పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మరియు దేవాలయ ధర్మకర్తల సమక్షంలో నిర్వహించే కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని ప్రార్థిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి, ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, విజ్ఞేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, సుంకరి రమేష్ గౌడ్, నిర్మలేష్ గుప్తా, హరి కృాఎష్ణ గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట పార్క్ లో వాకార్స్ తో కలిసి వాకింగ్ చేసి వారి సమస్యలను కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కిందికుంట పార్క్ లో వాకార్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకోని, వారి విజ్ఞప్తి మేరకు ఈ రోజు వాకార్స్ తో కలిసి వాకింగ్ చేసి పార్కులోని సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పార్క్ లో వాకింగ్కు వచ్చేవారికి ఇబ్బందులు తలేత్తకుండా వాకింగ్ ట్రాక్ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా సందర్శకుల కోసం గోడలపై వినూత్నమైన చిత్రాల వేయించి పార్కులో మొక్కలు, ఫుట్పాత్లపై బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు.రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేసారు. అదేవిధంగా ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ సైబర్ క్రైమ్ అవేర్‌నెస్‌పై కీలక చర్చ

**- డిజిటల్ యుగంలో వ్యక్తిగత సంస్థాగత డేటాను రక్షించాల్సిన ఆవశ్యకత ఉంది - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా**

హైదరాబాద్ మేజర్ న్యూస్ : డిజిటల్ యుగంలో వ్యక్తిగత సంస్థాగత డేటాను రక్షించాల్సిన ఆవశ్యకత గురించి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, 2024 పురస్కరించుకొని, మెడికవర్ హాస్పిటల్స్ హైదరాబాద్ లో మార్చి నెలలో నిర్వహించిన అనేక కార్యక్రమాలలో, మెడికవర్ హాస్పిటల్స్ తన వైద్యులు సిబ్బందికి సైబర్ క్రైమ్‌పై శనివారం అవగాహన సెషన్ను ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినజస్టిస్ నందా సైబర్ నేరగాళ్లు విజృంభిస్తున్న సవాళ్లపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు., సైబర్ క్రైమ్ను ఎదుర్కోవడంలో చురుకైన చర్యల యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పింది.సమర్థవంతమైన నివారణ చర్యలపై చర్చించారు. విశిష్ట ప్యానెల్, లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు, న్యాయ నిపుణులు సైబర్ సెక్యూరిటీ నిపుణులతో కూడినది,ఇందులో డిఎస్పీ కెవిఎం ప్రసాద్ , శబరినాథ్,పార్టనర్, ఎర్నెస్ట్,యంగ్ శ్రుతి అయ్యర్, ఎస్ ఏ లా వ్యవస్థాపక భాగస్వామి, అడ్వకేట్- ఆన్-రికార్డ్, సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా, సైబర్ బెదిరింపుల యొక్క బహుముఖ ప్రకృతి దృశ్యాన్ని పరిశీలించారు.జస్టిస్ నందా యొక్క ప్రసంగం సెషన్లో, వ్యక్తులు,సంస్థలు ఒకే విధంగా ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన సైబర్ బెదిరింపులను ప్యానెల్ విడదీసింది. గుర్తింపు దొంగతనం నుండి ఆర్థిక మోసం వరకు, దుర్బలత్వాలను ఉపయోగించుకోవడానికి, సున్నితమైన సమాచారాన్ని రాజీ చేయడానికి సైబర్ నేరస్థులు ఉపయోగించే సాధారణ పద్ధతుల ను చర్చ విశదీకరించింది. సంభావ్య డేటా ఉల్లంఘనలను అడ్డుకోవడానికి వ్యక్తిగత డేటాను సురక్షితంగా పారవేయడం యొక్క ప్రాముఖ్యత గురించి వ్యక్తులలో అవగాహన పెంచడంపై దృష్టి పెట్టబడింది. అంతేకాకుండా, సంభాషణ ఆసుపత్రి వ్యవస్థల హ్యాకింగ్పై దృష్టి సారించి,ఆరోగ్య సంరక్షణ సంస్థలు ఎదుర్కొంటున్న నిర్దిష్ట సవాళ్లకు విస్తరించింది..ప్యానల్ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల లో సైబర్ సెక్యూరిటీ ప్రోటోకాల్లను పటిష్టం చేయడానికి వ్యూహాలను వివరించింది. రోగి సమాచారాన్ని భద్రపరచడానికి,వైద్య వ్యవస్థల సమగ్రతను కాపాడేందుకు బలమైన రక్షణ యంత్రాంగాల కోసం చర్చించింది. సైబర్ బెదిరింపులు అధునాతనత స్థాయిలో అభివృద్ధి చెందుతూనే ఉన్నందున, సమిష్టి చర్య అవగాహన అవసరం చాలా ముఖ్యమైనది. ఈ కీలక చర్చను నిర్వహించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ ప్రోయాక్టివ్ చొరవ సైబర్ నేరాలను ఎదుర్కోవడం లో చురుకైన వైఖరిని సూచిస్తుంది. డిజిటల్ ఆస్తులను రక్షించడంలో సామూహిక అప్రమత్తత యొక్క ఆవశ్యకతను తెలుపుతుంది. ముగింపు లో, న్యాయవ్యవస్థ, చట్ట అమలు సంస్థలు, చట్టపరమైన, సైబర్ భద్రత ఆరోగ్య సంరక్షణ రంగాల వాటాదారుల సహకార ప్రయత్నాలు సైబర్ స్థితిస్థాపకతను పెంపొందించడానికి అందరికీ సురక్షితమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి భాగస్వామ్య నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.



# మోడీ ఏడు గ్యారంటీలకు నో వారంటీ అని గడపగడపకి తిరిగి చెప్పండి - పట్నం రెనిష్ రెడ్డి

**సామాజిక తెలంగాణే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన...కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి : టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మోడీ ఏడు గ్యారెంటీలకు నోవారెంటీ అని గడపగడపకు తిరిగి చెప్పాలని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పట్నం రెనిష్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు సూచించారు. మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం నివాసంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు రెనిష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా రెనిష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపిస్తుందని అన్నారు. మల్కాజ్ గిరికి మోడీ వచ్చి ఏడు పథకాల గురించి మాట్లాడారు ఏడు గ్యారంటీలకు నో వారంటీ అని ప్రతీ గడప గడపకి తిరిగి నాయకులు, కార్యకర్తలు చెప్పాలన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల గురించి వివరంగా చెప్పాలన్నారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీలు అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. దానినే కార్యకర్తలు బూత్ లెవల్లో ప్రచారం చేసి సునీత మహేందర్ రెడ్డి ని అతధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించుకోవాలన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ స్థానాలు గెలువబోతుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, సత్యం, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మహిళా డివిజన్ అధ్యక్షులు మారుతి, కృష్ణవేణి, రజిత, భారతమ్మ, జోజోమ్మ, జ్యోతి, రాధా, విజయ లక్ష్మి, పవన్, ఫణి కుమార్, అరవింద్ రెడ్డి, గోవింద్ గౌడ్, కుశ్రు, చున్ను పాషా, నజీర్, నర్సింహా చారి, రాజశేఖర్ రెడ్డి, ప్రకాష్ ముదిరాజ్, జహంగీర్, కలికోట బాలరాజ్, కలికోట మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, శ్రావణ్, వెంకటేష్, అరుణ్ గౌడ్, యుగంధర్, శేఖర్ గజానంద్, శివ, ఎన్ఎస్ యూఐ సూర్య, నరేష్, మదారి శ్రీను, వినోద్, టింకు, కనకయ్య ముదిరాజ్, జుబేర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ ఒక విప్లవం : రాయబండి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య చౌరస్తాలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పు యాదయ్య అధ్యక్షతన ఆయన చిత్రపటానికి వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాండురంగా చారి మాట్లాడుతూ భగత్ సింగ్ ఒక మేధావి,సామాజికవేత్త,చరిత్రకారుడు,ఉద్యమకారుడు, అన్నిటికీ మించి దేశ స్వాతంత్రం కోసం తిరుగుబావుట ఎగురవేసి నిజమైన దేశభక్తిని రగిలించిన సమరయోధుడని,విద్యార్థి యువతకు స్ఫూర్తిగా నిలిచాడని పాండురంగాచారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.జంగయ్య ముదిరాజ్, ఎల్బీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను,సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఎస్ రవికుమార్ ,రంగారెడ్డి జిల్లా నాయకులు ఎండి ఇస్మాయిల్ ,దండునిరంజన్ ,దేరంగుల యాదయ్య, వర్రే ఇస్తారి, మహిళా సమైక్య నాయకురాలు కమలమ్మ ,ఎల్లమ్మ ,కోటీశ్వరి ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జక్కిడిని కలిసిన మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి

**సునీత గెలుపుకు కృషి చేయాలని విజ్ఞప్తి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతు మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డిని చంద్రపురి కాలనీలోని ఆయన స్వగృహంలో కలిసి విజ్ఞప్తి చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో కీలకమైనదని అందుకోసం పార్టీ గెలుపు కోసం కార్యకర్తలను సన్నద్ధం చేసి ముందుకు సాగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకునిగా సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ముందుకు సాగుతారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రజల మద్దతుతో సునీతమ్మ గెలుపు ఖాయమని జక్కిడి పేర్కొన్నారు.

# పుస్తకావిష్కరణ



224సంవత్సరాలు నిజాముల పాలన సాగిందని భారత ప్రభుత్వం లో విలేనమయ్యక నిజాం ను ఎందుకు చంపలేదని ఎన్నో అరాచకాలు మారణహోమం చేసిన నిజాం ను ప్రభుత్వం వదిలివేయ డమే గాక రాజ్యప్రముఖ్ గా గౌరవించడం దారుణమని ద్వార కానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ నిజాం కాలం లో సాలార్జుంగ్ చేసిన సంస్కరణలను వివరించారు.పలు చారిత్రిక అంశాలను విశ్లేషించారు.విలీనం అనే పదమే సరైందని అన్నారు.ప్రామాణిక గ్రంథాలను నిజాం చరిత్రను వివరించారు.చరిత్రకారుడుడాక్టర్.హారతి ద్వారకా నాథ్ రచించిన పుస్తకాన్ని డాక్టర్ ఏనుగు ఆవిష్కరించారు.ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్

# భగత్ సింగ్ బాటలో యువత ప్రగతిశీల ఉద్యమాలను నిర్వహించాలి

## బషీర్‌బాగ్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ గుమ్మడి అనురాధ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బషీర్బాగ్ న్యాయ కళాశాల లో పొడపంగి నాగరాజు అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్ గురు , సుఖదేవ్ ల 93వ వర్ధంతి విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన బషీర్బాగ్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ గుమ్మడి అనురాధ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ... స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర అజారామం అన్నారు. ధైర్యానికి,త్యాగానికి, ప్రతీకగా నిలిచిన భగత్ సింగ్, దేశభక్తి కి ప్రతిరూపంగా.. వీరత్వానికి మారుపేరుగా ,సమాజ విముక్తి కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయుడన్నారు. అతని జీవితం నేటి తరానికి ఆదర్శం, ఉత్తేజితమని చెప్పారు. సమాజంలో మార్పు కోసం పోరాడుతున్న వారికి స్ఫూర్తి చిహ్నమని కీర్తించారు. బ్రిటిష్ సామ్రాజవా దానికి వ్యతిరేకంగా పోరాటం నడిపి,ఇంక్విలాబ్ జిందాబాద్... విప్లవం వర్ధిల్లాలనే నినాదం, దేశం అంతటా మారుమోగిందనీ గుర్తు చేశారు. పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా యువత బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారనీ వెల్లడించారు. ఈ క్రమంలో 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్, రాజు గురు ,సుకుదేవులను ఉరితీసింది. వీరి మరణ అనంతరం పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు కొనసాగాయి. వారి జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. వారు అందించిన స్ఫూర్తితో విద్యార్థులు సమాజంలో జరుగుతున్న దోపిడీ, పీడనలకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. దేశభక్తి పేరుతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, అందరికీ సమానమైన హక్కుల కోసం యువత ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల విద్యార్థులు సాంబ,హఫీజ్ బాయ్, పృ ఎద్వి,రమేష్,అభి, పావని, చైతన్య, వంశీ, శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు

# ల్యాండ్ లార్డ్ సంస్థ ఆటవిక చర్యలు ఆపాలి : లెజెండ్ మారిగోల్డ్ అసోసియేషన్ సభ్యులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ల్యాండ్ లార్డ్, ఆర్డిబి లెజెండ్ కంపెనీలు సంయుక్తంగా నిర్మిస్తున్న లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ లో ల్యాండ్ లార్డ్ కంపెనీ ఆ కమ్యూనిటీ కి తాళం వేయడాన్ని లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. శనివారం లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 లో నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న ప్రాజెక్టులో ల్యాండ్ లార్డ్ ఆర్డిబి లెజెండ్ ఇరువురి మధ్య కొన్ని అవగాహన లోపంతో ఆర్డిబి సంస్థ జిహెచ్ఎంసి నుండి అక్యుపేషన్ అప్లై చేయకుండా వెళ్లిపోయారని తరువాత ప్రాజెక్టులో విల్లాస్ కొనుగోలు చేసుకున్న తాము ఫండ్స్ కలెక్ట్ చేసుకొని కమ్యూనిటీ ని డెవలప్మెంట్ చేసుకున్నామని కానీ ల్యాండ్ లార్డ్ సంస్థ తనకు సంబంధించిన 11 విల్లాస్ కు ఎటువంటి మెయింటనెన్స్ ఒక్క రూపాయి ఇవ్వకుండా, ఇక్కడే నివసిస్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇప్పటికే ఆ విషయమై పోలీసులకు పిర్యాదు కూడా చేశామన్నారు. కానీ కక్ష్య పెంచుకున్న ల్యాండ్ లార్డ్ సంస్థ వారి వ్యక్తులతో ఎక్కడ నివసిస్తున్న వారిపై కేసులు పెట్టారు. ఈ క్రమంలో న్యాయస్థానం నుండి తమ మనుషులు ఎప్పుడైనా, ఎక్కడైనా తిరుగోచ్చని, వారికి సంబంధించిన విల్లాస్ లోకి ఎవరు రావొద్దని కోర్ట్ ఆర్డర్ ఇచ్చింది. దాంతో ల్యాండ్ లార్డ్ సంస్థ వారు కమ్యూనిటీ హాల్ కి తాళం వేసుకొని వెళ్లిపోయారు. ఇలాంటి వ్యక్తుల నుండి లెజెండ్ మ్యారి గోల్డ్ లో ప్రశాంతంగా ఇళ్ళు కొనుక్కున్న వారు ఉండాలంటే ల్యాండ్ లార్డ్ వారి మనుషులు చేస్తున్న చర్యలను ఆపాలని పోలీసులను, జిహెచ్ఎంసి, ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ . శరత్ చౌదరి వైస్ ప్రెసిడెంట్ వినోద్ జనరల్ సెక్రెటరీ. క్రాంతి,సౌజన్య,లతా, ప్రియాంక, శరణ్య, ఉమాదేవి ,శ్వేత కాలనీ వాళ్లు పాల్గొన్నారు.

# బిజెపి పాలకుల దోపిడీలతో సమరయోధుల త్యాగాలు చిన్న బోతున్నాయి

## ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భగత్ సింగ్, సుఖ్దేవ్ మరియు రాజ్గురు వంటి స్వాతంత్ర్య సమరయోధులు, అసమాన త్యాగాలు చేసి దేశం కోసం ప్రాణాలు అర్పిస్తే, నేటి బీజేపీ పాలకులు నేడు దేశంలో అంతులేని దోపిడీ చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. దిగ్గజ స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్దేవ్ మరియు రాజ్గురు ల 93 వ వర్ధంతి సందర్భంగా శనివారం దోమలగూడ, ఏవి కాలేజీ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎంఎ. మజీద్ తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్, శివరామ్ రాజ్గురు మరియు సుఖ్దేవ్ థాపర్ అనే ముగ్గురు వీర స్వాతంత్ర్య సమరయోధులను బ్రిటిష్ వారు ఉరితీసిన రోజు మార్చి 23 అని, వారు ప్రాణాలు అర్పించి, దేశ స్వాతంత్రం సాధించడంలో మార్గం సుగమం చేసారని గుర్తు చేసారు. బ్రిటిష్ రాజ్ నిరంకుశ పాలకులు హిందువులు, ముస్లింలు, సిక్కులు మరియు ఇతర వర్గాల గొంతును అణిచివేశారని, భగత్ సింగ్ వంటి వ్యక్తులు స్వేచ్ఛ కోసం బ్రిటిష్ రాజ్ యొక్క శాసనాన్ని సవాలు చేసి తమ జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ దుర్మార్గమైన పాలనా కొనసాగించారని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బ్రిటిష్ పాలనా లగే ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ దుర్మార్గమైన పాలనా కొనసాగిస్తున్నారని అన్నారు. బిజెపి ముందు తలవంచడానికి సిద్ధంగా లేని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రతిపక్ష నేతలను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా వేధిస్తు, బూటకపు కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారని పేర్కొన్నారు. 2014 నుంచి ఈడీ, సిబిఐ కేసులు నాలుగు రెట్లు పెరిగాయని, 95 శాతం కేసులు ప్రతిపక్ష నేతలపైనే ఉన్నాయని, మోడీ ప్రభుత్వం ఈడీ, సిబిఐ ద్వారా ప్రతిపక్ష నేతలను వేధించడం ఆపకపోతే తీవ్ర ప్రతిఘటన తప్పదని అయన హెచ్చరించారు. ప్రతిపక్ష నేతలపై ఈడీ, సిబిఐ బూటకపు కేసులను నిరసిస్తూ ఈ నెల 26 హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆమ్ ఆద్మీ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తుందని, రాష్ట్రంలో అన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు. ఆప్ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మల్లంగి మాట్లాడుతూ..,.. ఆనాటి స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలు అర్పించి దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రం తీసుకొచ్చారని, బ్రిటీష్వారు దేశ సంపదను దోచుకున్నవిధంగానే నేడు బిజెపి భారతదేశాన్ని దోచుకుంటుందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏ పాత్రలేని బీజేపీ ను ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ అధికార ప్రతినిధులు అక్షయ్, జావీద్ షరీఫ్, దివ్యంగా కమిటీ చైర్మన్ దర్శనం రమేష్, నేతలు కొడంగల్ శ్రీనివాస్, మౌనిక, రాకేష్ రెడ్డి, అనుజ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి రెడ్డి ట్రెడిషనల్ డిజైనర్ స్టూడియోలో వీవర్స్ సేల్స్ ప్రదర్శన



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ప్రముఖ ట్రెడిషనల్ డిజైనర్ గాయత్రి రెడ్డి స్టూడియోలో శనివారం వీవర్ సేల్స్ ప్రదర్శనను నిర్వహించారు. కార్య క్రమంలో ప్రముఖ నటి స్పందన పాల్గొని కొత్త తరం వస్త్ర సేకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి స్పందన గాయత్రి రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఈ ప్రదర్శనలో ప్రధానంగా 2024 సమ్మర్ వెడ్డింగ్ సీజన్ కోసం బ్రైడల్ కలెక్షన్ ఆవిష్కరిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.... ఈ ప్రదర్శనలో కొనుగోలు చేసేవారి కోసం 30% ప్రత్యేక తగ్గింపు ధరలను అందిస్తున్నట్టు గాయత్రి రెడ్డి పేర్కొన్నారు. బ్రైడల్ వస్త్రాలలో ప్రధానంగా కంజీవరం, కోటా, ఆర్ని , గద్వాల్ చీరాల, పైథాని వంటి వస్త్ర శ్రేణులతో పాటు అనుభవజ్ఞులైన వీవర్స్ స్వయంగా తయారుచేసిన ప్రత్యేక శ్రేణి వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని గాయత్రి రెడ్డి పేర్కొన్నారు.

# మడ్ ఫోర్ట్ హర్ట్స్ కాలనీలో సందర్శించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ నియోజకవర్గం 3 వ వార్డ్ ముడ్ ఫోర్ట్ హార్ట్స లో కాంగ్రెస్ నాయకులు శ్రీ గణేష్ సందర్శించారు. ఈ సందర్భంగా బస్తివాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ గణేష్ మాట్లాడుతూ తాను గెల్చిన వెంటనే ఇందిరమ్మ స్ఫూర్తితో రాహుల్ గాంధీ అడుగుజాడల్లో, సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ద్వేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు... అనంతరం మడ్ ఫోర్ట్ కాలనీ అధ్యక్షుడు ఉత్తరయ్య స్థానిక బస్తి మహిళలతో కలిసి పూలమాల, శాలువతో శ్రీ గణేష్ సన్మానించి మా పూర్తి మద్దతు మీకే అని తెలిపారు., ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు

# బిఎన్‌రెడ్డినగర్‌లో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడి నగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శనివారం డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్–1 కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో పారిశుధ్య కార్మికుల పనితీరును పరిశీలించారు. కాలనీల పరిశుభ్రత విషయంలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కాలనీల్లో ఉండే చెత్త చెదారాలను తొలగించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ కార్మికులకు సూచించారు. కాలనీల పరిశుభ్రతలో కాలనీ సంక్షేమ సంఘాలు కూడా ప్రత్యేక చొరవ చూపాలని, కాలనీల వాసులు చెత్తను చెత్త రిక్షాకే వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో చెత్తను వేసే వారిని గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జైపాల్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దాం

- సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఎన్నికల్లో ఓడిద్దాం
- కుల మతాలకు అతీతంగా స్వాతంత్ర్య ఫలాలను అందరికీ అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం
- ఏ ఐ వై ఎఫ్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర పిలువునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి రామ్ కోఠి లోని భగత్ సింగ్ విగ్రహం వరకు మాధకద్రవ్యాలను నిర్మూలించాలని, ఇంక్విలాబ్ జిందాబాద్.... భగత్ సింగ్ అమరేహే అనే నినాదాలతో భారీ యువజన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. ప్రజలలో మత మౌఢ్యాన్ని పెంచే ధోరణలుని భగత్ సింగ్ వ్యతిరేకించారని గుర్తు చేశారు. అన్ని రకాల మతోన్మాదాలను పూర్తిగా తిరస్కరించిన భగత్ సింగ్ తాను పుట్టిన సిక్కు మతంలోని మతోన్మాద శక్తులను సైతం నిర్మోహమాటంగా వ్యతిరేకించారని, ఏ మతంలో నెలకొన్న మతోన్మాద ధోరణులైనా... ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా... నేటి కాలంలో నైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే దేశద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాత శక్తులు నెరవేరుస్తున్నాయని ఉద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్యం అనంతరం కుల,మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడని వారు అన్నారు. మతోన్మాత ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యచరణ, మనకు తరగని స్ఫూర్తిగా




నిలుస్తాయన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలువునిచ్చారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాల కృష్ణ ,నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ... పరాయి పాలకులను దేశం నుండి తరిమి కొట్టే మహోన్నత పోరాటంలో పాల్గొనడంతోపాటు, దేశ యువకులందరు సామాజిక, ఆర్థిక, మత విషయాలలో సైతం సమగ్ర శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించుకొని, గతకాలపు భావాలకు పాతరేసి మార్పువైపు ఉద్యమించాలని భగత్ సింగ్ పిలువునిచ్చారన్నారు. నేటి భారతంలో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో మతోన్నాద శక్తులు విజృంభించి స్వైరవిహారం చేస్తున్న దృశ్యాన్ని మనం చూస్తున్నామని.. నాడు దేశ భవిష్యత్తు కోసం, ప్రజల ఐక్యత కోసం నిరంతరం తపించిన భగత్ మతోన్మాద శక్తుల కారణంగా దేశానికి కలిగే ప్రమాదం గురించి వివరిస్తూ చేసిన హెచ్చరిక, వాటిపట్ల తీసుకున్న వైఖరి నేడు మనకు సరైన దారిని చూపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్,ఏ ఐ ఎస్ ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మెట్టు చైతన్య, గ్యారా నరేష్ నేతలు అనిల్, శరత్,భూపతి, రాహుల్, సాహిత్, భాస్కర్,సహాజద్, ప్రవళిక, అనసూయ, మధురిమ, మౌనిక, సంగీత, మృణాళిని లతో పాటు 70మంది పాల్గొన్నారు.

## జేసీబీ ఇండియా బల్లాబ్‌గఢ్‌లో సంబరాలు




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎర్త్మూవింగ్, కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్స్లో భారతదేశపు ప్రముఖ తయారీదారుడు జేసీబీ ఇండియా ఐదు లక్షలవ మెషిన్ విడుదల వేడుకలను బల్లాబ్గఢ్లోని కంపెనీ ఇండియా హెడ్ క్వార్టర్స్లో జేసీబీ గ్రూప్ చైర్మన్ లార్డ్ బామ్ఫోర్డ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీబీ 1979 నుంచి భారతదేశంలో ఉందన్నారు. ఈ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఉపయోగించబడతా యన్నారు. భారతదేశంలో ఆరు తయారీ సౌకర్యాలతో జేసీబీ 'మేడ్ ఇన్ ఇండియా' యంత్రాలను 130 దేశాలకు ఎగుమతి చేస్తుందన్నారు. ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఒకటన్నారు. గత దశాబ్దంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై గణనీయమైన దృష్టి పెట్టిందన్నారు. మా యంత్రాల ద్వారా ఈ వృద్ధిలో భాగమైనందుకు గర్విస్తున్నామన్నారు. 1979 నుంచి భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తున్నామని చెప్పారు. మా మొదటి ఫ్యాక్టరీని బల్లాబ్ఘర్లో స్థాపించామన్నారు. భారతదేశం ఇప్పుడు మా గ్లోబల్ వ్యాపారంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఇది మా అతిపెద్ద మార్కెట్లలో ఒకటన్నారు. సంప్రదాయిక యంత్రాలతో పోలిస్తే మెటీరియల్ని సురక్షితంగా మరింత ఉత్పాదక పద్ధతిలో ఎత్తులో నిర్వహించడానికి ఇది ఒక విప్లవాత్మక కొత్త మార్గమన్నారు.

ఈ సందర్భంగా జేసీబీ ఇండియా సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ శెట్టి మాట్లాడుతూ జేసీబీ నుంచి విడుదల చేయబడిన 500,000వ యంత్రం టెలిహ్యాండ్లర్ మాత్రమేనన్నారు. ఈ యంత్రం భారతదేశంలో ప్రవేశపెట్టినప్పటి నుంచి దాని ఉన్నతమైన డిజైన్, ఇంజినీరింగ్తో వర్క్ సైట్లను సురక్షితంగా, మరింత ఉత్పాదకంగా మార్చిందన్నారు. టెలిహ్యాండ్లర్స్లో జేసీబీ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్నప్పుడు, మెటీరియల్ హ్యాండ్లింగ్ విభాగంలో ఈ యంత్రానికి అవకాశాలు కనిపిస్తున్నాయని చెప్పారు. అదనంగా బ్యాక్హో లోడర్లు, ఎక్స్కవేటర్లు వంటి మా అద్భుతమైన యంత్రాలు మౌలిక సదుపాయాల రంగంలో ఉపయోగించడం కొనసాగుతుందని తెలిపారు.

## బస్తీ దవాఖానా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ ప్రొ. కోదండరామ్‌కు వినతిపత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బసీత దవాఖానాల్లో ఆవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకోసం తగిన చొరవ తీసుకోవాలంటూ బస్తీ దవాఖాన ఉద్యోగులు అమ్జద్ అలీఖాన్,మెతుకు ఉప్పలయ్యల ప్రతినిధి బృందం శనివారం ప్రత్యేకంగా టి.జె.ఏ.సీ. చైర్మన్,టి.జె.ఎస్. ప్రెసిడెంట్ ప్రొ. కోదండరామ్‌నుకల్సి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బస్తీ దవాఖానాల్లో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్స్, స్టాఫ్ నర్సు ఉద్యోగులకు కాంట్రాక్టు ,ఆవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులకు 2024,సంవత్సరంలోని జనవరి,ఫిబ్రవరి నెలల వేతనాలు నేటికి లభించలేదని, మార్చి నెలకూడ ముగుస్తుందని వారు వాపోయారు. 2019లో కాంట్రాక్టు విధానంలో నియామకమైన బస్తీ దవాఖానా సపోర్టింగ్ స్టాఫ్‌కు తమ వేతనంలో మినహాయించిన ప్రావిండెంట్ ఫండ్ తమ అక్కౌంట్‌లోకూడ సరిగ్గా జమ కాలేదని కోదండరామ్ దృష్టికి తీసుకువచ్చినట్లు వారు తెలిపారు. 2019 సంవత్సరంలో నియామకమైన కొంత మంది సపోర్టింగ్ స్టాఫ్‌కు ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ. నెం.60,జి.ఓ.నెం.730 ప్రకారం వేతనాలను పెంచలేదని,జూన్,2021నుంచి పెరిగిన వేతనాలు రావల్సి ఉందని తాము ప్రొ. కోదండరామ్‌కు విన్నవించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రొ. కోదండరామ్ వారినుద్దేశించి మాట్లాడుతూ బస్తీ దవాఖాన ఉద్యోగులను రెగ్యులర్ వేతనాలు వచ్చేటట్లు,పెండింగ్‌లోనున్న వేతనాలను,సపోర్టింగ్ స్టాఫ్‌కు వేతనాలు పెరుగుదల,ప్రావిడెంట్ ఫండ్స్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి,పరిష్కారం చేసేందుకు తనవంతు పూర్తిగా సహకరిస్తానని తగిన హామీ ఇచ్చారు.

# నీటి పొదుపును పాటిద్దాం

### భావి తరాలకు మంచి భవిష్యత్తును అందిద్దాం




వనస్థలిపురం,మేజర్న్యూస్ః ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని శనివారం శ్రీ చైతన్య సాయి నగర్ బ్రాంచ్ హై స్కూల్, హయత్‌నగర్ సీడ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో జలమండలి సహకారంతో నీటి సంరక్షణ, వినియోగం, వాంతి కోసం నీరు అనే స్థిరమైన అభివృద్ధి లక్ష్యం నిబంధన గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి డివిజన్ 10 డిప్యూటీ జనరల్ మేనేజర్ మాధవి మాట్లాడుతూ డివిజన్‌లో నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలుతీసుకుంటున్నామని, ప్రజలు కూడానీటిని వృధా చేయకుండా తగు చర్యలుతీసుకోవాలన్నారు. కాలనీల వాసులు ఇంటితో పాటు, కార్లు, తదితర వాహనాల శుభ్రత సమయంలో నీటి పొదుపు పాటించాలని సూచించారు. నీటి వృధాను అరికట్టడం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సీడ్ ఎన్జీఓ ఛీఫ్ నాగబ్రహ్మచారి మాట్లాడుతూ భావి తరాలకు మంచి భవిష్యత్తు అందజేయడం కోసం ప్రతి ఒక్కరు నీటి పొదుపును పాటించాలని కోరారు. రోజు రోజుకు క్షీణిస్తున్న పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నీటి వినియోగం, పొదుపులో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి మేనేజర్ రాజు మాట్లాడుతూ భగర్భ జలాలు అడుగంటకుండా ఉండాలంటే ఇంకుడు గుంతలతో పాటు ఎండిపోయిన బోర్ల అవసరాలలో సమాంతరంగా ఇంజక్షన్ బోర్ వెల్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. స్కూల్‌ప్రిన్సిపాల్ అనాజని విద్యార్థులకు నీటి ఆవశ్యకతను వివరిస్తు నీటి పొదుపు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.

## 108 కలశాలతో శ్రీ శ్రీనివాసునికి అభిషేకం



హైదరాబాద్, మార్చి 23, 2024: పద్మభూషణ్ మరియు భాగవత అపర అవతారం సమతామూర్తి స్ఫూర్తి ప్రధాత శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 పంచామృత కలశాలతో శ్రీ శ్రీనివాసునికి అత్యంత వైభవంగా కలశాభిశేఖం జరిగినది. అపోలో ఆసుపత్రిలో కొలువై వున్న ఆనందవల్లి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు జరుగుచున్న తృతీయ పుష్కరోత్సవం, 36వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఈ రోజు శ్రీనివాసునికి 108 కలశాలతో అభిషేకం జరిగినది. మంగళ వాయిద్యాల నడుమ శ్రీనివాసుని అభిషేకం కార్యక్రమాన్ని పద్మవిభూషణ్ మరియుఅపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతులు తిలకించి ఆనందంతో తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అపోలో గ్రూప్ వైస్ చైర్ పర్సన్శ్రీమతి ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి, శోభన కామినేని మరియు సంజన రెడ్డి పాలుపంచుకొన్నారు. ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రేపు ఉదయం జరగబోయే మహా కుంభాబిషేకంనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ధర్మకర్తలు విన్నవించుకున్నారు. తీర్థప్రసాదలు స్వీకరించి అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన ఆ వేంకటేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు కోరారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన భట్టాచార్యులు, శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యుల వారి పరివారం ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.....

# బ్రతుకుతెరువు కోసం వచ్చిన వారికి భవిష్యత్తు లేకుండా పోయింది



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ హయంలో బ్రతుకుతెరువు కోసం వచ్చిన వారికి భవిష్యత్తు లేకుండా పోయిందని, అర్హులు వారికి రావలసిన సంక్షేమ పథకాలు అందలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో గత ప్రభుత్వం విఫలమైంది. బాచుపల్లి మండలం డివిజన్ 20 చెరువు పై బాగాన గత 30 సంవత్సరములు నుండి మహబూబ్నగర్ జిల్లా వనపర్తి వాస్తవ్యులు బ్రతుకుతెరువు కోసం బతుకు జీవుడా అంటూ హైదరాబాదుకి వలస వచ్చినారు. మొట్ట మొదటిసారిగా రెడ్డి ల్యాబ్ దగ్గరలో హైవే రోడ్డుకు అనుకొని నాలుగైదు సంవత్సరాల ఉండగా కొందరు బడాబడా నేతలు వాళ్ళని బెదిరించి భయభ్రాంతులను చేసి ప్రస్తుతం ఉన్న ఇంద్రనగర్ అంగన్వాడి కేంద్రం దగ్గర్లో ఒక ప్రస్థానం దగ్గర మైదా రుచులు పాటు నివాసం ఉండగా అక్కడ స్థానిక నివాసం ఏర్పరుచుకున్నారు. అక్కడ కూడా స్థానికంగా బెదిరించడంతో వారు అక్కడి నుండి బైరవని చెరువు పొంగున పై భాగం వేసుకొని ఉంటున్న దాదావు 20 సంవత్సరాలు కావస్తుంది.ఆ ప్రాంతంలో ఉన్నటువంటి నాయకులు ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్ప ఏ రోజు వారి సమస్యలను పట్టించుకోని పాపాన పోలేదన్నారు. వారికి శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం స్థలం కానీ డబుల్ బెడ్ రూమ్ ప్లాట్ కాని ఇంతవరకు సమకూర్చలేదన్నారు. హైదరాబాదు హైటెక్ సిటీ దూరంలో ఉన్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మహిళల ఆత్మగౌరవం కనీసం మరుగుదొడ్లు కూడా కట్టలేదని, ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకోవడానికి అన్ని పార్టీల నాయకులు పడకుడి చేసి బస్సులు ఇతర వాహనాలు పంపించి వారి ఓట్లు దండుకొని పెద్ద పెద్ద నాయకులు అయ్యారు తప్ప ఇంతవరకు వారి గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. స్థానిక బంజారా కుటుంబ సభ్యులు ఉన్న పలంగా ముసలి చిన్నపిల్లలతో ఎండాకాలంలో ఎక్కడ తలదాచుకోవాలో అర్థంకాక వారిలో వారు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రనాయక్ వారి సమస్యలను గుర్తించి శనివారం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి దృాఎష్టికి తీసుకెళ్లి రాతవూర్వకంగా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరములుగా బిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ఉన్న మీ అందరికీ మోసం చేయడమే కాకుండా మీకు రావలసినటువంటి డబల్ బెడ్ రూమ్ ప్లాట్లు గాని ఇండ్లు గాని ఇంతవరకు కేటాయించలేదన్నారు. ఇప్పుడు పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి ఎన్నికల కోడ్ అయిన తర్వాత మీ అందరికీ త్వరలో మంచి జరిగేలాగా ప్రభుత్వ 60 గజాల స్థలమా? ఇందిరమ్మ ఇండ్ల? అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలాగా చర్యలు తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాఎష్టికి తీసుకెళ్లి మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# సందడిగా... ది లిటిల్ టైటాన్స్ వార్షికోత్సవ వేడుకలు



కాప్రా, మేజర్ న్యూస్. ఏఎస్ రావు నగర్ డివిజన్ సౌత్ కమలానగర్లోని ది లిటిల్ టైటాన్స్ వార్షికోత్సవ వేడుకలు సందడిగా జరిగాయి. శనివారం అనుపురం కమ్యూనిటీ హాల్ లో టైటాన్స్ డే పేరుతో నిర్వహించిన ఈ వేడుకల్లో ఐఏఎస్ అధికారి కృాఎష్ణ భాస్కర్, మాజీ ఆర్.బి.ఐ డీజీఎం గంటి హనుమంతరావు, సముద్రాల రేవతి వేణుగోపాల చారి లు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచి క్రమశిక్షణ మంచి విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. సామాజిక స్పృాఎహ తెలిసేలా అన్ని విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పురస్కరించుకొని పట్టాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృాఎతిక నృాఎత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. . ఈ కార్యక్రమంలో ది లిటిల్ టైటాన్స్ ప్లే స్కూల్ ఛైర్మన్ శ్రీ హర్ష గంటి, డైరెక్టర్ సింధు కృాఎష్ణ, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, స్థానిక నాయకులు కాసం మహిపాల్ రెడ్డి , కుమారస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరు కిలోల గంజాయి స్వాధీనం చేసుకొన్న అధికారులు

చార్మినార్, మేజర్ న్యూస్: కె.ఏ.బి శాస్త్రి, డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హైదరాబాద్ జిల్లా మరియు అనిల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హైదరాబాద్ జిల్లా ఆదేశాల మేరకు సిహెచ్ విజయ్, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి హైదరాబాద్ సూచనల మేరకు చార్మినార్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది సిటీ కాలేజీకి సమీపంలో పీట్ల బురుజు నుండి ముస్లిం జంగ్ పూల్ వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి ట్రావెల్ బ్యాగులో 6 కిలోల గంజాయిని ఒరిస్సాలోని బరంపురం నుండి హైదరాబాదు లోని దూల్ పేట్ ప్రాంతానికి ట్రాన్స్పోర్ట్ చేస్తూ పట్టుబడ్డాడని చార్మినార్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాసరావు తెలిపారు. ఇట్టి గంజాయిని బరంపురంలో పదివేలకు ఒక కిలో చొప్పున కొని దూల్పేట్ ప్రాంతంలో 15 వేలకు కిలో చొప్పున అమ్మడానికి తాను తీసుకొచ్చాను అని ఈ వ్యక్తి విచారణలో తెలిపారు. ఈ సందర్భంగా చార్మినార్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్రమంగా గంజాయిని రవాణా చేయడం, కలిగి ఉండడం, సరఫరా చేయడం,అమ్మడం ఎన్డీపీఎస్ యాక్ట్-1985 ప్రకారం నేరమని దీనికి అనుగుణంగా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎక్సైజ్ స్టేషన్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసరావు, ప్రొహిబిషన్ మరియు



ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎండీ. సలీమ్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్వేత కుమారి, చార్మినార్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ మద్దతు కోరిన రాగిడి రజిని



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువు కోసం కృాఎషిచేసి, అత్యధిక మెజార్టీ గెలిపించాలని రాగిడి రజినీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ మద్దతు కోరారు. శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజినీ, వారి కుమార్తె, వారి సోదరితో కలిసి 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి గెలువు కోసం పార్టీ శ్రేణులతో సమాజంతో పనిచేస్తున్నారని, అత్యధిక మెజార్టీ గెలిపించుకుంటామని అన్నారు.

# ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (జిపి) ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఎం. రాజ్ కుమార్ ను తోటి (2003 బ్యాచ్, ఎల్లారెడ్డి గూడా లోని పడాల రామిరెడ్డి న్యాయ కళాశాల) న్యాయవాదులు సన్మానించారు. యూసుఫ్ గూడా లో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కర్దాస్ పవన్, ఎం పెంటారెడ్డి, నాయిని రవీందర్ రెడ్డి, జయరాజ్, భాస్కరాచారి, సతీష్, ఇంద్రసేనారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వెంకట్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, దాసరి వేణుగోపాల్, వి. రమణ రెడ్డి, ఎం.రాజేష్ యాదవ్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఎర్త్ ఆవర్ కార్యక్రమం : మక్తాల జలందర్ గౌడ్




సికింద్రాబాద్ మేజర్ న్యూస్; మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్త్ ఆవర్ కార్య క్రమం సికింద్రాబాద్ సోమసుందరం వీధిలో నిర్వహించడం జరిగినది.ఈ రోజు ఏర్త్ ఆవర్ తేది 23-3-2024 రోజున సాయంత్రం గం. 8-30 ని.ల నుండి గం. 9-30 ని.ల వరకు పర్యావరణ పరిరక్షణ కోసం మనమందరం స్వచ్ఛదంగా 1 గంట పాటు లైట్లు, విద్యుత్ పరికారలను నిలిపివేసి ఏర్త్ ఆవర్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. నేటి ఆధునిక సమాజం ఆధునికరనలో భాగాంగా పరిశ్రమలు మరియు వాహనల వల్ల వెలువడే కాలుష్యంగా కారణంగా ఓజోన్ పోరకు చిల్లుపడి సూర్యుడి నుండి సూర్యకిరణాలు నేరుగా మానవుని శరీరంపై పడడం వలన అనేక వ్యాధుల భారిన పడుతున్నారు. కావున మనమందరం ప్రకృాఎతిని, పర్యవారణాన్ని, భూమి, చెరువులను, కుంటలను, నదులను ఆడవులను కాపాడుకోవలసిన అవశ్యకత ఎంతైనవుందని ప్రభుత్వం మొక్కలను పెంచేల గ్రీనరీ చట్టం తేవాలని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపాక అధ్యక్షులు యం. జలందర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మోహన్ లాల్, రాజా ప్రమాని, శ్రావన్, ప్రకాష్, మధు, శేఖర్ గౌడ్, వేణు, సుబ్రమాణ్యం, జె. సూర్యప్రకాష్, జె. భాస్కర్, జి. శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అంతర్జతీయ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు అపూర్వ స్పందన


సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఓరియంట్ స్పెక్ట్రా అధ్వర్యంలోఅంతర్జతీయ

ఏడ్యుకేషన్ ఫెయిర్ కు అపూర్వ స్పందన లభించింది హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ హోటల్ లో ఒక రోజు ఎడ్యుకేషన్ ఫెయిర్ ఎర్పాటు చేసారు ఈ సందర్భంగా ఓరియంట్ స్పెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలి అనే విద్యార్థులకు ఇ వేదిక చక్కని అవకాశం అని అన్నారు.వివిధ దేశాల్లోని యూనివర్శిటీలు అందిస్తున్న కోర్సులు, ఫీజులు, హాస్టల్ సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.యాభై పైగా విదేశీ యూనివర్సిటీ ల నుంచి ప్రతినిధులు వచ్చారు అని అన్నారు.విద్యార్థులకు విదేశాలకు ఎలా వెళ్ళాలి ఎలా చదువు కోవాలి అనే విషయాలపై అవగాహన కోసం ఈ యొక్క ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించామని ఓరియంట్ స్పెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దు అని విదేశాలకు వెళ్లే విద్యార్థులు ముందే తగిన జాగ్రత్తలు పాటిస్తే ఏలాంటి ఇబ్బంది ఉండదు అని ఆయన అన్నారు.ఇ ఫేయర్ లో సుమారు పదిహేను వందలు పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్కాపూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దంపతులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మణికొండలోని అల్కాపూర్ కాలనీలో గల రామాలయంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంగీతారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలందరూ నిత్యం దైవ సేవలో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. దేవుని మనస్ఫూర్తిగా నమ్మిన వారికి ఎటువంటి అపదలు రాకుండా ఆ భగవంతుడే కాపాడుతాడు అన్నారు. కొద్ది రోజుల క్రితమే ప్రధాని మోడి చేతుల మీదుగా అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ ఎంతో ఘనంగా నిర్వహించుకున్న విషయం తెలిసిందే అని అన్నారు.

# క్షయ వ్యాధిని అరికడదాం

- నేడే అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం
- డాక్టర్. విశాల్ కుమార్ చిటికేశి
- కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్,
- కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్

హైదరాబాద్ మేజర్ న్యూస్: ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ (టిబి)వ్యాధి దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అవును మనం క్షయ వ్యాధిని అంతం చేయగలం అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికీ మన దేశంలో ప్రతి రోజూ 1400 మందికి పైగా ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నారంటే...ఈ వ్యాధి ఎంత ప్రాణాంతకరమో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యాధికి నివారణ, చికిత్స ఉన్నా...వ్యాధి గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి నిర్ధారణ, చికిత్సలో,,టిబి సమూల నిర్మూలనలో ఎన్నో అవాంతరాలు ఎదరువుతున్నాయి.ఈ క్షయ వ్యాధి 'మైకోబాక్టీరియం ట్యుబర్కులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఊపిరితిత్తులు లేదా గొంతు టిబి ఉన్న రోగి దగ్గినప్పుడు లేదా మాట్లాడినప్పుడు వెలుబడే తుంపరలు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి పీల్చినప్పుడు ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. టిబి వ్యాధి సాధారణంగా ఊరిపితిత్తులకు సంక్రమిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి మెడ చుట్టూ ఉన్న లింఫ్ గ్రంథులకు (లింఫ్ నోడ్ టిబి), వెన్నెముకకు (స్పైన్ టిబి), మెదడు (టిబి మెనింజైటిస్), గుండెకు, ఎముకలకు మరియు కీళ్లకు ఇలా మన శరీరంలో ఏ అవయవానికైనా రావచ్చు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు ఈ వ్యాధి బారిన పడతారు.గత 2 దశాబ్దాలుగా భారతదేశంలో క్షయవ్యాధి సంభవం తగ్గుతోంది. దీనికి విరుద్ధంగా, మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టీబీ సంభవం ముఖ్యంగా కొత్త ప్రారంభంలో టీబీ నిర్ధారణలో పెరుగుతోంది.న్యూక్లియిక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ అంటే ్రా ఆధారిత పరీక్షల ఆధారంగా టీబీ మరియు డ్రగ్ రెసిస్టెన్సీని నిర్ధారించడానికి అందుబాటులో ఉన్న వివిధ రకాల డయాగ్నోస్టిక్ల గురించి వైద్య సోదరులలో కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉంది. ఈ పరీక్షలు చాలా ప్రారంభ దశలో టీబీ నిర్ధారణలో విప్లవాత్మక మార్పులు చేశాయి.చికిత్సా అంశాలలో, బెడాక్విలిన్ మరియు డెలామానిడ్ వంటి డ్రగ్ రెసిస్టెంట్ టిబికి కొత్త ఔషధాల లభ్యత చాలా మంది రోగులకు ఈ వ్యాధి నుండి తక్కువ వ్యవధిలో కోలుకోవడానికి సహాయపడింది.ఊపిరితిత్తుల టిబి వచ్చిన వారికి దీర్ఘకాలికంగా దగ్గు (రెండు వారాలకు మించి), గళ్ల పడడం, జ్వరం, ఛాతీనొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కొన్నిసార్లు దగ్గినప్పుడు రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు ఉన్నవారు సరైన సమయంలో సంప్రదిస్తే, వారికి ఛాతి ఎక్స్రే లేదా సి.టి స్కాన్, గళ్ల పరీక్ష మరియు టిబి రెసిస్టెన్స్ వంటి వివిధ పరీక్షలు నిర్వహించి ఈ వ్యాధిని గుర్తిస్తారు. సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ చేస్తే మందులతో ఈ వ్యాధిని వంద శాతం నయం చేయవచ్చు. అయితే ఈ చికిత్స సమయం 6 నెలల వరకు ఉంటుంది. ఈ 6నెలల సమయంలో, పల్మోనాలజిస్ట్ వైద్యుని పర్యవేక్షణలో క్రమం తప్పకుండా మందులను వేసుకోవాలి. కొంత మంది కొన్ని వారాల చికిత్స అనంతరం జ్వరం, దగ్గు వంటి లక్షణాల నుండి ఉపశమనం పొందాక, వైద్యులను సంప్రదించకుండా మందులు వేసుకోవడం మానేస్తారు. ఇలాంటి వారిలో మందులకు లొంగని టిబి (డ్రగ్ రెసిస్టెంట్ టిబి) లేదా టిబి జబ్బు రెండోసారి రావడం, ఊపిరితిత్తులలో దీర్ఘకాలిక సమస్యలు వేధించడం జరగచ్చు.డ్రగ్ రెసిస్టెంట్ టిబి వచ్చిన వారు ద్వితీయ శ్రేణి టిబి మందులు 9 నుండి 24 నెలల వరకు వాడాల్సివస్తుంది. ఈ చికిత్సలో వాడే మందులకు ఒకింత దుష్ప్రభావాలు ఎక్కువ కనుక, తరుచూ రక్త పరీక్షలు,గుండె పరీక్షలు, వినికిడి మరియు కంటి పరీక్షలు చేయాల్సి వస్తుంది. టిబిని త్వరగా గుర్తించడం, 6 నెలల చికిత్స క్రమం తప్పకుండా వాడడం ద్వారా చాలా వరకు ప్రమాదకర డ్రగ్ రెసిస్టెంట్ టిబి పెరగకుండా నియంత్రివచ్చు.మాస్క్ ధరించడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డుపెట్టుకోవడం వంటి జాగ్రత్తల ద్వారా టిబిని అరికట్టవచ్చు. మనమందరం బాధ్యతతో వ్యవహరించి టిబి ని సమూలంగా నిర్మూలిద్దాం.



# అనుములకు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారకరామారావు ఆడిటోరియంలో 2022 సంవత్సరానికి గాను అనుమల శ్రీనివాస్ కి కీర్తి పురస్కార ప్రధానం జరిగిందిగత 19 సంవత్సరాలుగా ఉభయ రాష్ట్రాల లో గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు విశేషమైన కృాషి చేసినందుకు అయ్యంకి వెంకటరమణయ్య స్మారక పురస్కారం పేరు మీదగా ఇచ్చే కీర్తి పురస్కారం ప్రదానం చేశారు.హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ డైరెక్టర్ మంగారి రాజేందర్ గారు మరియు విశ్వ విద్యాలయ ఉపకల ఉపకులపతి తంగడ కిషన్ రావు గారు రిజిస్టార్ బట్టు రమేష్ గారు చేతుల మీదుగా సన్మానం జరిగింది.

# ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (జిపి) ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఎం. రాజ్ కుమార్ ను తోటి (2003 బ్యాచ్, ఎల్లారెడ్డి గూడా లోని పడాల రామిరెడ్డి న్యాయ కళాశాల) న్యాయవాదులు సన్మానించారు. యూసుఫ్ గూడా లో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులుకర్దాస్ పవన్, ఎం పెంటారెడ్డి, నాయిని రవీందర్ రెడ్డి, జయరాజ్, భాస్కరాచారి, సతీష్, ఇంద్రసేనారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వెంకట్ రెడ్డి, రాఘువేందర్ రెడ్డి, దాసరి వేణుగోపాల్, వి. రమణ రెడ్డి, ఎం.రాజేష్ యాదవ్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద, కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్‌కు ఘనమైన నివాళి

### డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మతోన్మాద, కార్పోరేట్ లకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. షాహిద్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వారికి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆనాటి ముగ్గురు అమరులు చేసిన త్యాగం ఈ దేశ ప్రజలు మరువలే నిది అలాంటి పోరాటమే ఈరోజు దేశంలో ఉన్న పాలక మతోన్మాద బిజెపి ప్రభుత్వం పైన పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై ఆదివాసులపై మైనార్టీలపై దాడులను తీవ్రత తరం చేసి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలు రాస్తున్న బీజేపీపై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించవలసిన అవసరం ఉందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కంటే భయంకరమైనటువంటి మతోన్మాదాన్ని ఈ దేశంలో ప్రేరేపిస్తూ దేశంలో మత చిచ్చు రేవుతున్న మతోన్మాదులను వారి ఆలోచన విధానాలను వారి వల్ల ఈ దేశానికి జరిగేటువంటి నష్టాన్ని ప్రజలందరూ గమనించాలి.ఒకవైపు హిందూ రాష్ట్ర హిందువుల కోసం అని ప్రచారం చేస్తూ దేశమంతగా కార్పొరేటీకరణను వేగవంతం చేయడం హిందుత్వ ఫాసిస్టుల వ్యూహం. అందుకే దేశంలోని సమస్త ప్రజల సంపద కార్పొరేట్ల పరం అవుతుంది.



గతంలో ఎన్నడూ లేనంతగా పబ్లిక్ ఆస్తులన్నీ ప్రైవేటీకరణ పేరుతో అమ్మి వేస్తున్నారు. పేరుకే హిందూ దేశం. కానీ హిందూ ప్రజలకు కూడా ఈ దేశ ప్రాకృాఎతిక వనరుల మీద ఎటువంటి అధికారం ఉండదు. ఇవన్నీ పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తుల సంపదను పెంచడానికే తప్ప సాధారణ ప్రజల కోసం కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజ్ కుమార్, జేరుపోతుల కుమార్, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రోళ్ల రాజయ్య, మద్దిల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'మీ పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ కాల్ వస్తే...?!'

ముషీరాబాద్,మేజర్న్యూస్ఃమీ పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ" –గుర్తు తెలియని వారి నుండి ఫోన్ వచ్చిందా?..వెంటనే ఆందోళన చెందకండి... ఆ విషయం నిజమో కాదో క్రాస్ చెక్ చేసుకోవాలి. ఈ సంఘటన కర్ణాటక హుబ్లీలో జరిగింది.పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ , పేరెంట్స్ విచారంగా ఉన్న వాయిస్ విన్పించి పోలీసు కస్టడీలో ఉన్నారంటూ చెప్పి ,పరిస్థితుల నుండి బైటపడేందుకు రూ50వేలు చెల్లించాలఅంటూ ఓ యువకుడిని మోసం చేసి సంఘటన వెలుగుచూసింది. మన నగరంలో కూడా ఇలాంటి కాల్స్ వస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది..ఫేక్ కాల్స్‌ను క్రాస్ చెక్ చేసుకోవాల్సిన అవసరం వుంది. ఫేక్ కాల్స్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.పోలీసులను ఆశ్రయించాలి.

# నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ

## గీతం అధ్యాపక వికాస కార్యక్రమ ప్రారంభోత్సవంలో వక్తలు








హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ అవి, బోధనా నెవుణ్యాలను పెంపొందించడానికి, విద్య నాణ్యత మెరుగుపరచడానికి అధ్యాపకులకు నిరంతర శిక్షణ అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ) ఆధ్వర్యంలో 'శిక్షకులకు శిక్షణ' పేరిట శనివారం ఒకరోజు ఆధ్యానిక నికాన కార్యక్రమాన్ని నిర్వహించారు . అధ్యాపకులను వర్తమాన అవసరాలకు అనుగుణంగా తీర్చదిద్దడానికి, వారి నేవుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించడం -లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆర్ఎక్స్ సెల్లా వ్యవస్థాపకుడు, డైరెక్టర్, గతంలో డాక్టర్ రెడ్డీస్ లో శిక్షకుడిగా పనిచేసిన బెదద్యుతి చక్రవర్తి ప్రధాన వక్తగా పాల్గొన్నారు.ఈఎఫ్డీపీ లో పాల్గొన్న వారికి ప్రాజెక్టు-ఆధారిత అభ్యానం, పరిశోధన- నమ్మగ బోధన, విద్యార్థి-కేంద్రీకృా ఎడు అభ్యాసాలను చక్రవర్తి పరిచయం చేశారు. సాంకేతికత - ఆధారిత అభ్యాస పద్ధతులను నేర్చుకోవడంలో సహాయ పడటానికి, విద్యార్థుల వురోగతి, అభ్యాసానికి సంబంధించిన నిర్మాణాత్మక,సంగ్రహణ అంచనాల ను అభివృాఎద్ధి చేయడానికి ఈ శిక్షణ సహాయ పడుతుందన్నారు. తొలుత, ఈ కార్యక్రమాన్ని ఎస్పీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ ప్రారంభించి, అతిథిని జ్ఞాపికతో సత్కరించారు. ఆ తరువాత ఎఫ్ డీపీ వినూత్నంగా డిజిటల్ విధానం లో ప్రారంభించారు. మారుతున్న అనసరాలకు అనుగుణంగా అభివృాఎద్ధి చెందుతున్న సాంకేతికత లు,బోధనా పద్ధతులు,మూల్యాంకన వ్యూహాలకు అనుగుణంగా సాత్యాంశాల బోధన ఉండాలని డాక్టర్ శివకుమార్ అభిప్రాయపడ్డారు. జంట నగరాల చుట్టుపక్కల ఉన్న పలు ఫార్మసీ కళాశాలల నుంచి దాదావు 40 మందికి పెగ్గా అధ్యాపకులు ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో పాల్గొన్నారు. వారందరికీ ముగింపు సదస్సులో ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. జీఎస్ పీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బొప్పాదిత్య ఛటర్జీ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు.గీతమ్ ను సందర్శించిన సాయి మేధా ఇన్ స్టిట్యూట్ విద్యార్థులు, హైదరాబాద్, కోఠిలోని సాయి మేధా ఇన్ స్టిట్యూట్ కు చెందిన దాదావు 800 మంది డిప్లొమా విద్యార్థులు శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిచడంతో పాటు గీతం ప్రవేశ పరీక్షను కూడా రాశారు.ఈ విద్యార్థులందరి తో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి ముఖాముఖి నిర్వహించారు.గీతమ్ లోని మౌలిక సదుపాయాలు,నిర్వహిస్తున్న కోర్సులు, ప్రయోగశాలలు, కెరీర్ గైడెన్స్ ఆవకాశాలు, వ్యవస్థాపకులుగా విద్యార్థులు ఎదగడానికి తోడ్పడే వెంచర్ డెవలప్ మెంట్ కేంద్రం, విద్యార్థుల సంపూర్ణ పరిణితికి ఉపకరించే విద్యార్థి క్లబ్బు, హాస్టళ్ల వసతి, రవాణా సదుపాయాలు వంటి వివరాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. వారి సందేహాలను నివృాఎత్తి చేశారు.ఆ తరువాత గీతమ్ లోని వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు ఆయా విభాగాల వారీగా (ఈసీఈ, మెకానికల్, సివిల్, సీఎస్ ) విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. గీతమ్ లోని వసతులను స్వయంగా వీక్షించేలా క్యాంపస్ టూర్ ను ఏర్పాటు చేశారు. విజయవంతంగా ముగిసిన ఈ కార్యక్రమాన్ని గీతం అడ్మిషన్ల విభాగం సమన్వయం చేసింది.

# అక్రమార్జన అక్రమార్జన సంస్కృతిని

### అదుపుచేయటానికి ప్రభుత్వాలు మాత్రమే కాదు

### సామాన్య ప్రజలు కూడా పూనుకోవాలి

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: దేవుడు సర్వాతర్యామి అన్నట్లుఅక్రమార్జన, అక్రమార్జన సంస్కృాఎతిఅన్ని రంగాలకు పాకిందని ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు ఓ ప్రకటనలో తెలిపారు. అక్రమార్జన, అక్రమార్జన సంస్కృాఎతిని అదువుచేయటానికి ప్రభుత్వాలేకాదు ప్రజలుకూడా ఉద్యమ రూపంలో ముందుకురావాలన్నారు.ఈనాడు ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలన్నింటికి మూలకారణంఅక్రమార్జన,అక్రమార్జన సంస్కృాఎతే! ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుగా అక్రమార్జన, అక్రమార్జన సంస్కృాఎతిని అదువు చేయాలన్నారు..ప్రజలు చూస్తూ మౌనంగా వుంటే పాలకులలో, పాలనలో మార్పురాని మాట నిజం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు పారదర్శక పాలన, బాధ్యతగల పాలన సుపరిపాలన కలలుగానేమిగిలిపోయేది నిజం అని స్పష్టం చేశారు.

## మహబూబ్‌నగర్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవోగా ఈ.నవీన్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా రెవెన్యూ విభాగానికి చెందిన నాటి తహసిల్దార్ ఈ. నవీన్ హైదరాబాద్ జిల్లాలోని ఆసిఫ్‌నగర్, బండ్లగూడ, ఖైరతాబాద్,బహదూర్‌పురా తదితర మండలాల్లో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ,ఆర్డీవోగా పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ, గత కొన్ని రోజుల క్రితం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లానుంచి మహబూబ్‌నగర్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవోగా ఈ. నవీన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లాకు చెందిన పలువురు తహసిల్దార్లు, ఆర్డీవోలు,మండల కిందిస్థాయి అధికార సిబ్బంది ప్రత్యేకంగా ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

# కబ్జాకు యత్నించిన వారిని వదిలిపెట్టేది లేదు : కోలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చెరువును కొందరు కబ్జాకు వూనుకోవడంపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడుతామని, ఎవరైనా కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ సర్వే నెంబర్ 324లో ఉన్న చెరువు బిఆర్ఎస్ నాయకుల ద్వారా కబ్జాకు గురి అవుతుందని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆ చెరువును సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి చెరువు కబ్జా కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు ఘననివాళి

### లాస్యనందిత చిత్రపటానికి గులాబీశ్రేణుల ఘన నివాళి

### లాస్యనందిత సేవలను కొనియాడిన బీఆర్ఎస్ నేతలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత నెలమాసికం సందర్భంగా బీఆర్ఎస్ నేతలు ఆమెకు ఘననివాళి అర్పించారు. ఎమ్మెల్యే లాస్యనందిత దూరమై.. నెలరోజులు గడిచిన నేపథ్యంలో గులాబీశ్రేణులు ఆమె సేవలను కొనియాడారు. కార్ఖానా గృాఎహలక్ష్మి కాలనీలోని లాస్యనందిత నివాసంలో ఆమె చిత్రపటానికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పుష్పాంజలి ఘటించారు. జోహార్ లాస్యనందిత, జోహార్ సాయన్న నినాదాలతో హోరెత్తించారు. ప్రజాసేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకున్న లాస్యనందిత కంటోన్మెట్ ప్రజలందరి గుండెల్లో నిలిచిపోయారని బీఆర్ఎస్ నేతలు కీర్తించారు. లాస్యనందితకు నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ నేతలు మురళీ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, ఆనంద్, రాజు యాదవ్, శత్రుఘ్న మధు, శేఖర్, హ్యాపీ టీమ్ సభ్యులు, పలువురు గులాబీ క్యాడర్ ఉన్నారు.

## సి.సి.ఎల్.ఏ. అసిస్టెంట్ సెక్రెటరి కె. రామకృష్ణను సత్కరించిన డిప్యూటీ తహసీల్దార్ డి. సునీల్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డిప్యూటీ కలెక్టర్‌గో పదోన్నతి పొంది పోస్టింగ్‌కోసం వేయింటింగ్‌లోనున్న కేతావత్ రామకృష్ణ అబిడ్స్‌లోని సి.సి.ఎల్.ఏ. కార్యాలయంలో అసిస్టెంట్ సెక్రెటరిగా కె. రామకృష్ణ ఇటీవలే పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసిఫ్‌నగర్ మండల డిప్యూటీ తహసిల్దార్ డి. సునీల్‌కుమార్ మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఎస్. రాములు,తహసిల్దార్ రమేష్ పాక, డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్‌రెడ్డి,ఆర్.ఐ. మోహన్‌లు పాల్గొని అసిస్టెంట్ సెక్రెటరి కె. రామకృష్ణను పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

